01ATP19_01ATP19.qxd 19-12-2022 PM 11:10 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 20 డిసెంబర్ 2022 పేజీలు : 04

న్యాయస్థానాన్ని పక్కదోవ పట్టించడానికే నీటిని వదిలారు

- పంటలకు నీరు నిల్వ చేయకుండా సముద్రానికి వదులుతున్నారు.. ఎందుకు..?
- రైతన్నలకు అన్యాయం చేస్తున్న అధికారులు - అధికారుల తప్పులు సరిదిద్దుకోవడానికే భారీగా నీళ్లు వదిలారు.. టిడిపి నేత పిజెఆర్

మాట్లాడుతున్న టిడిపినేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

న్యాయస్థానాన్ని పక్కదోవ పట్టించడానికి అధికారులు ఎంపిఆర్ డ్యాం నుంచి భారీగా నీటిని సముద్రంలోకి వదిలారని టిడిపి సీనియర్ నాయకులు పిజెఆర్ సోషల్ సర్వీస్‌ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. విలేకర్లు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పామిడి పెన్నా నదిలో ఇసుకరేచ్‌లు ఉండకూడదని ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రకృతి సంపద ఇసుకను దోపిడిచేసిన వారిపై అనంత అధికారులు వాహనాలను సీజ్ చేయకుండా ఇసుక దోపిడిచేసిన వారిపై కేసు నమోదు చేయకుండా ఇసుక దోపిడి చేసిన స్థలం గుంతలు ఉండకూడదని పామిడి పెన్నానదికి పెనకచర్ల డ్యాం నుంచిపెద్ద ఎత్తున నీటిని వదులుతున్నారన్నారు. ఎంపిఆర్ డ్యాంలో నీటి నిల్వ తక్కువ ఉన్నప్పటికీ అధికారులు చేసిన తప్పులను సరిదిద్దుకోవడానికి నీళ్లు వదిలారన్నారు. డ్యాంలో నీటి నిల్వ ఉంచితే రైతన్నలు సంవత్సరానికి రెండు పంటలు పండిస్తారన్నారు. రైతన్నలు పండించిన పంట చేతికి వచ్చే సమయంలోనే నీళ్లు ఆపుతారు. వదలమని అధికారులకు ఎన్నిసార్లుమొరపెట్టుకున్నా ధర్నాలు చేసినా నీళ్లు వదలలేదు కానీ ప్రస్తుతం అధికారులు ఇసుక మాఫియాకి అనుకూలంగా ఉఆన్నరన్నారు. ఇసుక దోపిడి చేసి కోట్లు సంపాదించిన కోట్ల సొమ్మును ఎందుకు రికవరీ చేయలేదన్నారు. ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను ధిక్కరించినందుకు కేసు నమోదు అయిందని అనంత అధికారులు ఉన్నత న్యాయస్థానాన్ని పక్కదోవ పట్టించడానికి భారీగా నీళ్లు వదిలారన్నారు. ప్రస్తుతం డ్యాంలో నీటిమట్టంఎక్కువ లేదు. నీళ్లు ఎందుకు వదిలార న్నారు. ఇసుక మాఫజయాని అరికట్టమంటే ఇసుక మాఫియా కోసం ఎందుకు పనిచేస్తు న్నార న్నారు. అనంత అధికారులు ఇసుక మాఫియా అంతం చేసిఉంటే కోర్టు ధిక్కరణ కేసు ఉండేదికా దన్నారు. ఒక తప్పు చేసి ఆ తప్పును సరిదిద్దుకో వడానికి ఇంకో తప్పు ఎందుకు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఇసుక మాఫియాను అరికట్టే విధంగా అధికారులు ముందుకెళ్లాలన్నారు.

స్పందన అర్జీలపై పిటీషనర్లకు పంపే ఎండార్స్మెంట్‌లను సక్రమంగా పంపండి

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

స్పందన అర్జీలపై పిటీషనర్లకు పంపే ఎండార్స్మెంట్‌లను సక్రమంగా పంపేలా జిల్లా అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో 432 అర్జీలను ప్రజల నుంచి జిల్లాకలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు అర్జీలను స్వీకరించే జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, డీఆర్‌ఓ గాయత్రిదేవి, ఆర్డిఓ మధుసూధన్, ఆన్సెట్, సీఈఓ కేశవనాయుడు, జడ్పి సిఇఓ భాస్కర్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను సకాలంలో నాణ్యతగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ.. గ్రామ/వార్డు సచివాలయాల్లో ఖాళీలను కారుణ్య నియామకాల ద్వారా భర్తీ చేసే ప్రక్రియలో సాంఘీక సంక్షేమం, పట్టు పరిశ్రమ శాఖలు మినహా మిగిలిన శాఖలు ఇంకా ప్రతిపాదనలు కలెక్టరేట్‌కు పంపలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమంలో అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి, ఇతర అధికారులు

అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్ళకుండా చూడండి

స్పందన అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:

స్పందన గ్రీవెన్స్‌లో వివిధ సమస్యలపై ప్రజలు అందించే అర్జీలు బియాండ్ఎస్ఎల్ఎలోకి వెళ్ళకుండా అధికారులు సకాలంలో అర్జీలను పరిష్కరించాలని శ్రీసత్య సాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ మాలు నందు సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ఇన్‌చార్జ్ డిఆర్ఓ, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీలను కులంకుషంగా పరిశీలించి అర్జీదారులకు సరిగా గైడ్ చేసి వారి సమస్యకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అనంతరం వివిధ ప్రభుత్వ పథకాలైన వాహమిత్ర, నేతన్ననేస్తం, జగనన్న విద్యాదీవెన, తదితర పథకాలకు ఈ కెవైసి చేయించడంలో మున్సిపల్ కమీషనర్లు ఎంపిడిఓలు దృష్టి సారించాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన పనుల్లో గ్రౌండిగ్ కాని 163 పనులు వెంటనే గ్రౌండ్ కావాలని, ఎంపిక చేసిన పెండింగ్ ఉన్న పనులకు గురువారం నాటికి శాంక్షన్ అయ్యేలా చూడాలన్నారు. హౌస్ హోల్డ్ సర్వేలో తక్కువగా ఉన్న మండలాలు ఫోకస్ చేసి హౌస్ హోల్డ్ సర్వేరిపోర్ట్ పెంచాలన్నారు. ఆర్‌బికెకి గురించిన వాలంటీర్ ఆర్‌బికెలోనే ఉండేలా చూడాలని, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు(ఎస్‌డిజిగోల్స్) ఇండికేటర్‌లకు సంబంధించి గోరుముద్ద రివ్యూ చేసుకుంటూ ఉండాలన్నారు. వెల్ఫేర్ హాస్టల్‌లో భోజనం సక్రమంగా అందిస్తున్నారా?లేదా? చూడాలని, గర్భవతులకు పోషకాహారం, స్టాంటెండ్ చిన్నారులకు సంపూర్ణపోషణ కిట్ అందించేలా చూడాలన్నారు. వీటిపై సచివాలయ స్థాయిలో రివ్యూ చేసుకోవాలని, పాఠశాలల్లో బాలికల మరుగుదొడ్లు ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. మాండూస్ తుఫాను నేపథ్యంలో నష్టపోయిన వారికి పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని, హసింగ్ పరిధిలో ఈ నెలాఖరు నాటికి ప్రతి ఒక్క ఇళ్ళు గ్రౌండింగ్ జరగాలన్నారు. బేస్మెంట్ ఉన్నవి ఆర్ఎల్‌లోకి, ఆర్ఎల్‌లో ఉన్నవి, ఆర్‌సిలోకి తీసుకురావాలని, ఆయా మండలాలకు కేటాయించిన లక్ష్యాలను వేగవంతంగా చేరుకునేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. మ్యూటేషన్స్ అప్లికేషన్‌లకు సంబంధించి పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎలు ఉన్నాయని, వెంటనే క్లియర్ చేయాలన్నారు. కోర్టుకేసులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఎలు ఉన్నాయని, వెంటనే క్లియర్ చేయాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న వాటికి సకాలంలో కౌంటర్ దాఖలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్‌కుమార్, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, పంచాయతీ రాజ్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, భూగర్భ గనుల శాఖ అసిస్టెంట్ జియాలజిస్ట్ జి.కృష్ణమూర్తి, సర్వే ఆఫ్‌ల్యాండ్ డికార్డ్స్ ఎడి రామకృష్ణ, చేనేత జౌళిక శాఖ ఎడి రమేష్, డిసిఓ కృష్ణనాయక్, ఇంచార్జ్ డిఇఓ మీనాక్షి, డ్వామా పిడి రామాంజినేయులు, వివిధ శాఖల అధికారలు తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో రైతు ఆత్మహత్యా యత్నం

- నాసన్ సంస్థకు భూమి ఇచ్చే విషయంలో సమస్య
- కోర్టు ఉత్తర్వులున్నా అమలు చేయలేదని మనస్థాపంతో పురుగుల మందు తాగిన రైతు రామయ్య

పెనుకొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

నాసన్ సంస్థకు భూమి ఇచ్చే విషయంలో హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయకుండా తమ కుటుంఆన్ని రోడ్డుపాలు చేశారని తీవ్ర మనస్థాపంతో పెను కొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కార్తిక్ ఎదుట పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం పెనుకొండలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. సోమందేపల్లిమండలం కావేటి నాగేపల్లికి చెందిన రైతు రామయ్య మూడున్నర ఎకరాల పొలంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనాసన్ సంస్థకు భూ సేకరణలో భాగంగా రామయ్య పొలం కూడా ప్రభుత్వం సేకరించింది.

ఈ పొలంపై ఆధారపడి తన కుటుంబం జీవనం సాగిస్తోందని, తనకు న్యాయం చేయాలని అధికారులు చుట్టూ రైతు రామయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి తిరిగారు. అధికారులు స్పందించకపోవడంతో తనకు న్యాయం జరగలేదని హైకోర్టును ఆశ్రయించారు. రైతుకు న్యాయం చేసి భూ సేకరణ చేయాలని హైకోర్టు అధికారులను ఆదేశించింది.

ఈ విషయంపై రైతు అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నా న్యాయం జరగలేదని, నిబంధనలకు విరుద్ధంగా ఇల్లుకూడాకూల్చి వేశారని తమ కుటుంబాన్ని బజారుపాలు చేశారని తీవ్ర స్థాయిలో మనస్థాపం చెందిన రామయ్య సోమవారం స్పందన కార్యక్ర మంలోసబ్‌కలెక్టర్ కార్తిక్ ఎదురుగా పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. ఊహించని ఈ సంఘటన గమని ంచిన పోలీసులు బాధిత రైతును హుటాహుటిన పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురంకు తరలించారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతు రామయ్య

అరెస్టులతో సిపిఐ రైతు ఉద్యమాన్ని ఆపలేరు

- కలెక్టరేట్ ప్రధాన ద్వారంపైకి దూసుకెళ్లిన సిపిఐ శ్రేణులు - రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అరెస్టు..

నిరసన తెలియజేస్తున్న సిపిఐ నాయకులను అరెస్టు చేస్తున్న దృశ్యాలు

అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

ఇటీవల కురిసిన భారీ వర్షాలు తుఫాన్ వల్ల రైతులకు జరిగిన నష్టాలపై సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ముందుగా అనంతపురం జిల్లా కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట సోమవారం సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి రామకృష్ణ, కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పురుగు పట్టిన పత్తి, కంది మొక్కలు ప్రదర్శిస్తూ కలెక్టరేట్ ఎదుట బైఠాయించి వినూత్న నిరసనకు దిగారు. రాష్ట్ర వ్యాప్తంగాపంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించేందుకు కార్యాలయంలోకి వెళ్తున్న సిపిఐ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తమ నేతలను పోలీసులు అడ్డుకుఆన్నరని ఆగ్రహించిన ఆ పార్టీ శ్రేణులు కలెక్టరేట్ ప్రధాన ద్వారంవైపు దూసుకెళ్లారు. వెంటనే పోలీసులు రాష్ట్ర కార్దయర్శి రామకృష్ణ సహా, కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్దయర్శి జాఫర్, ఇతర నాయకులను అరెస్టు చేసి ఆయా పోలీస్‌స్టేషన్లకు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అతివృష్టి, అనావృష్టి, నకిలీ విత్తనాలతో రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం దుర్భిక్షంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50వేలు, పండ్లతోటల రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా తుఫాన్లు, వరదల భీభత్సంతో అన్ని రకాల పంటలు నాశనమయ్యాయని దీంతో రైతాంగం దుర్భిక్షం ఎదుర్కొంటోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సమావేశాలు నిర్వహించుకుంటున్న అధికారులు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఇతర నాయకులు రైతుల దయనీయ స్థితిపై ఒక్క మాట కూడా మాట్లాడకుండా వాళ్లే చెప్పులతో బాదుకుంటున్నారని మండి పడ్డారు. అనంతలో ప్రధానంగా వేరుశనగ, పత్తి, వరి, కంది, మిరప తదితర వాణిజ్య పంటలు, కర్నూలు జిల్లాలో ఉల్లి, టమోటా సహా అన్ని రకాల పండ్ల తోటల రైతులు ఆదాయం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు ప్రకృతి వైపరీత్యాలుమరోవైపు నకిలీ విత్తనాలతో పత్తి రైతులు పూర్తిగా నష్టపోయారని విచారం వ్యక్తం చేశారు. అధికార పార్లమెంట్ సభ్యులు బ్రహానందరెడ్డి కనుసన్నల్లోనే 31 కంపెనీలు నకిలీ విత్తనాలు సరఫరా చేసినట్లు తెలిసిందన్నారు. దీంతో పత్తి రైతులు ఎకరాకు 30వేలు నుంచి లక్ష రూపాయల వరకు నష్టపోయారని ఏకరువు పెట్టారు. ఇంతా జరుగుతున్నా బాధిత రైతులను ఆదుకోవలనే ఇంకిత జ్ఞానం కూడా అధికార పార్టీకి లేకుండా పోయిందని దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో రైతు ఉద్యమం కనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 20న కర్నూలు, 21న నంద్యాల జిల్లాల్లోని అన్ని ప్రాంతాల్లో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. రాష్ట్రం దిగొచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు చెన్నప్ప యాదవ్, గోవిందు, జిల్లాకార్యవర్గసభ్యులు సంజీవప్ప, రామకృష్ణ, శ్రీరాములు, లింగమయ్య, గోపాల్, రంగయ్య, రమణయ్య, కత్తి నారాయణస్వామి, పద్మావతి, కేశవరెడ్డి, మల్లికార్జున, నాగార్జున, నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు కుళ్లాయి స్వామి, చిరంజీవి, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్‌కుమార్, గిరిజనసమైక్య రాష్ట్ర అధ్యక్షులు రామాంజినేయులు, సిపిఐ జిల్లాసమితి సభ్యులు, నగర కార్యదర్శివర్గసభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న సిపిఐ నాయకులు, రైతులు

మూతబడ్డ ఉరవకొండ సబ్‌జైల్‌లో శిథిలమవుతున్న బారక్‌లు..!

-దాదాపు 6 సంవత్సరాల క్రితం సబ్‌జైల్ మూసివేత -2010లో రూ.52 లక్షలతో సబ్‌జైల్ ఆధునికీకరణ
-గోడలు, పైకప్పు పూర్తిగా శిథిలమైనా పట్టించుకోని అధికారులు -నేటికీ చెక్కు చెదరని బ్రిటీష్ కాలం నాటి బారక్‌లు



ఉరవకొండలోని మూతబడిన సబ్‌జైల్, పైకప్పు మొత్తం పాడై కడ్డీలు కనిపిస్తున్న మరొక బ్యారక్, నిరుపయోగంగా ఉన్న నీటి శుద్ధి యంత్రం

ఉరవకొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

పట్టణంలోని మూతబడ్డ సబ్‌జైల్‌లో బ్యారక్‌లు శిథిలమైపోతున్నాయి. ధ్వంసమైన పైకప్పు మోదలు, గోడల నుండి కూడా పెచ్చులూడిపడి బ్యారక్‌లు బూత్ బంగ్లాను తలపిస్తున్నాయి. శిథిలమైన బ్యారక్‌ల పైకప్పు నుండి కడ్డీలు తేలడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో లోపలికి అడుగు పెట్టలేని పరిస్థితులు కనబడుతున్నాయి. కళ్లముందరే ప్రభుత్వ భవనాలు శిథిలమవుతున్నా జైళ్లశాఖ అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఉరవకొండ పట్టణంలో బ్రిటీష్ హయాం 1910లో సబ్‌జైల్ ఏర్పాటు అయింది. తహశీల్దార్ కార్యాలయం వెనుకవైపునే సబ్ కొనసాగుతూ రాగా గత 2010లో 50 లక్షల రూపాయల వ్యయంతో జైల్‌ను ఆధునికీకరించారు. అయితే ఆధునికీరరణ పూర్తి అయిన తరువాత కేవలం ఏడేళ్ళకే ఖైదీల సంఖ్య తక్కువగా ఉందన్న వివిధ కారణాలతో 2017 ఫిబ్రవరి 22న జైల్‌ను మూసివేశారు. ఇక్కడ పనిచేస్తున్న అధికారులను వివిద జైళ్లకు బదిలీ చేసిన అధికారులు ఒక్క స్వీపర్‌ను మాత్రమే ఇక్కడ కొనసాగించారు. అయితే నాటి నుండి నేటి వరకు కూడా జైల్ ఆలనా పాలనా లేక శిథిలమవైతోంది.

ఇటీవల స్వీపర్‌ను సైతం కళ్యాణదుర్గం సబ్‌జైల్‌కు బదిలీ చేయడంతో పరిస్థితి మరింత ఘోరంగా తయారైంది. సబ్‌జైల్‌ను శుభ్రం చేసేవారు కూడా కరువై మరింత దుస్థితి చేరుకొంటోంది. ఉరవకొండ సబ్‌జైల్‌ను పునఃప్రారంభించడానికి జైళ్లశాఖ చర్యలు తీసుకొంటూనే, శిథిలమైన భవనాలను మరమ్మతులు చేయించాల్సిన అవసరముంది.

ఆధార్ అప్‌డేట్ జీవన సౌలభ్యాన్ని సులభతరం చేస్తుంది

- 10యేళ్ళకు ఒకసారి ఆధార్ అప్‌డేట్ చేసుకోండి - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:

ఆధార్ కార్డు అప్‌డేట్ చేయడం వల్ల జీవన సౌలభ్యాన్ని సులభతరం చేస్తుందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం పుట్టపర్తిలోని కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్‌హాలు నందు జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ (డిఎల్‌సిఎంసి)సమావేశంలో కలెక్టర్‌తో పాటు పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, అడిషనల్ ఎస్‌పి కె.వి.ఆర్.కె.ప్రసాద్, ఇన్‌చార్జ్ డిఆర్ఓ భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ, ఆధార్‌ను 10 సంవత్సరాల క్రితం పొంది ఎప్పుడే అప్‌డేట్ చేయకపోతే వెంటనే చేసుకోవాలన్నారు. ఆధార్ అప్‌డేట్‌కు సంబంధించి జిల్లాలో 286 చోట్ల ఉన్న కిట్లకిగాను 98 కిట్లు పని చేస్తుండగా, మిగిలిన అన్ని కిట్లు పని చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ అప్‌డేట్‌పై అవగాహన కల్పించాలని, పాఠశాలలు, తదితర కార్యాలయాలు నిర్వహించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, పోస్ట్ ఆఫీసులు, బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్ కార్యాలయాలు, సిఎస్‌సి సెంటర్లు తదిరత ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అప్‌డేట్ కేంద్రాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. అధికారులు గ్రామ, వార్డు సచివాలయాలకు పరిశీలనకు వెళ్ళినప్పుడు కూడా ఆధార్ కిట్లు పనిచేస్తున్నాయా? లేదా? అనేది పరిశీలించాలని, ఆధార్ అనేది బ్యాంకు ఖాతా తెరవడానికి, ప్రభుత్వ పథకాలు పొందడానికి, స్కాలర్‌షిప్ సౌలభ్యం పొందేందుకు, ఇలా అన్నింటికీ అత్యంత ముఖ్యమని, ప్రతి ఒక్కరూ ఆధార్ అప్‌డేట్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆధార్ స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ జావేద్ ఆధార్ గురించి, ఆధార్ సేవలు,చార్జీలు, గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ మెకానిజం, ఆధార్ ఎన్రోల్‌మెంట్, నిబంధనలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సిపిఓ విజయ్‌కుమార్, ఆర్‌డిఓలు తిప్పేంద్రనాయక్, రాఘవేంద్ర, డిఎంహెచ్‌ఓ డా.కృష్ణారెడ్డి, ఎల్‌డిఎం సాయినాథ్ రెడ్డి, ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దంత వైద్యశాలను ప్రారంభించిన తహశీల్దారు శ్రీనివాసులు

దంత వైద్యశాల ప్రారంభోత్సవ దృశ్యం

బొమ్మనహాళ్, డిసెంబర్ 19 ప్రభాతవార్త : మండలపరిధిలోని ఎల్‌బి నగర్‌లో సోమవారం తహశీల్దారు శ్రీనివాసులు నూతన దంత వైద్యశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దారు పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ.. దంత వైద్యశాలను డాక్టర్ మహంత ఏర్పాటు చేయటం స్థానిక ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, గ్రామీణప్రాంతాలను ఇలాంటి వైద్యశాలలు ఎంతో అవసరం ఉందని అందుకోసం వివిధ వైద్యశాలలు, గ్రామీణప్రాంతాల్లో పనిచేస్తే ప్రజలు డాక్టర్లను గుర్తించుకుంటారని విద్యావంతులు పట్టణాలకే పరిమితి అయితే పల్లెల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. డాక్టర్ మహంత చేసిన కృషికి వారు ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా డా.మహంత మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడం మా తల్లిదండ్రుల కలలు నెరవేర్చానని, గ్రామీణప్రాంతాల్లో వైద్యం అందించడం నా పూర్వజన్మ సుకృతమని, విద్యావంతులు, డాక్టర్లు పట్టణాల నుంచి పల్లెలకు వచ్చి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సేవలు చేయడం ఎంతో అవసరం ఉందని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ఎంపిపి షన్ముక స్వామి, విశ్రాంతి మండల విద్యాధికారి నారాయణరెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధిత రైతులకు న్యాయం చేయాలి

డిప్యూటి తహశిల్దారుకు వినతి పత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

డి.హిరేహాళ్ డిసెంబరు 19 ప్రభాతవార్త : మండల పరిధిలో మాండూస్ తుఫాన్‌తో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పంట నష్ట పరిహారం అందించాలని సీపీఎం నాయకులు లోకేష్, మల్లికార్జున డిమాండ్ చేశారు. సోమవారం గ్రీవియన్సీ సందర్భంగా డి.హిరేహాళ్ మండల రెవెన్యూ కార్యాలయం వద్దకు చేరుకుని డిప్యూటి తహశిల్దార్ బసవకుమార్‌కు వినతి పత్రం అందించి వివిధ రకాల పంటలు నష్ట పోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం నుండి పరిహారం అందించేలా ప్రభుత్వంకు ప్రతి పాధనలు పంపాలని వారు తెలిపారు. మాండూస్ బాధిత రైతులకు ఒక్కొక్కరికి రూ. 50 వేల వంతున పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మల్లికార్జున, వెంకటేశు, లింగప్ప పాల్గొన్నారు.

నాడు బందర్ దొడ్డి..నేడు శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి కాంప్లెక్స్

శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి కాంప్లెక్స్‌ను గ్రామ పెద్దలు అధ్వర్యంలో ప్రారంభం

కుందుర్పి, డిసెంబర్, 19, ప్రభాతవార్తః మండలకేంద్రంలో బ్రిటీష్ కాలంనాటి దాదాపు వందసంవత్సరాలుపైగా చరిత్రగల్గిన బందర్ దొడ్డి శితిలా వస్థలో వుండగా గతంలో ఏసర్పంచులు చెయ్యలేని పనిని ప్రభుత్వ నిధులు లేకుండనే దాదాపు 18లక్షలు వెచ్చించి (పెట్టుబడి దారులుసహకారంతో) సర్పంచు కె మారుతేశ్వరిరామూర్తి గ్రామస్తుల సహకారంతో నాడు బందర్ దొడ్డి..నేడు విశాలమైన నాలుగు రూములు. శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి కాంప్లెక్స్‌గా రూపు రేకలు దిద్దుకోవడం గ్రామానికి శాశ్వత అదాయవనరులుగా మిగలడం గర్వించదగ్గ విషయం నల్గురు వ్యక్తులు రూములకు పెట్టుబడులు సమకూర్చడం నిజంగా గ్రామాభివృద్ధిలో వారి సేవా భావాన్ని మెచ్చుకోవాలని అనుకూల స్పందన. ధర్మకర్త సత్యనారాయణ శాస్త్రి సర్పంచ్ కె.మారుతేశ్వరిరామూర్తి గ్రామ పెద్దలు అధ్వర్యంలో ప్రతేక పూజలు నిర్వహించి ప్రారంభోత్సవం గావించడం జరిగింది ఈసందర్భంగా సర్పంచ్ మారుతే శ్వరిరామూర్తి మాట్లాడుతూ గ్రామంలో ప్రథమ పౌరుడిగా భాద్యతకల్గి అభివృద్ధిని దృష్టిలో వుంచుకొని, గ్రామానికి శాశ్వత అదాయం, సమకూరాలని కాంప్లెక్స్ నిర్మాణం పనులు చేట్టి గ్రామానికి స్వాదీన పరచడం జరిగిందని పేర్కొన్నారు ప్రస్తుతమున్న రూములలో ఇది ఒక భాగ మని 5 సం,అనంతరం కాంప్లెక్స్‌కు సంబందించిన బాడుగలు దేవాలయానికి ఉపయోగపడుతావని తెలిపారు గ్రామభివృద్ధిలో చెయ్యవలసిన పనులకు పెద్దల సహాయసహకారాలు అవసరం అన్నారు ఈకార్యక్రమాన్ని గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొని జయప్రదం చెయ్యడం జరిగింది

అధికారపార్టీ పాలనలో అటకెక్కిన "దుర్గం" మున్సిపాలిటీ అభివృద్ధి

-24వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా 24వ వార్డులో ప్రజలతో ముఖాముఖి నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గ- ప్రభాతవార్త : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో మెజారిటీ వార్డు స్థానాలను గెలుచుకున్నా, ప్రజల అకాంక్షల మేరకు ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా అమలుకు నోచుకోలేదని, ఎాలననలో సొంతపార్టీలోనే ఏర్పడిన విభేదాల కారణంగా అభివృద్ధి అటకెక్కించారని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి, యువనేత డా॥మారుతిచౌదరిలు మండిపడ్డారు. సోమవారం పట్టణంలోని 24వవార్డులో పట్టణ కన్వీనర్ శర్మస్‌వలి అధ్వర్యం లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవీరమ్మకాలనీలో ఏర్పాటు చేసిన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో కరణం రామ్మోహన్‌చౌదరి మాట్లాడుతూ మున్సిపాలిటీలో తొలిటిడిపి చైర్మన్ వై.పి రమేష్ అధ్వర్యంలోనే పట్టణ సుందరీకరణం సాగిందని, అనేకవీధుల్లో సిమెంటురోడ్లు, డ్రైనేజీలునిర్మాణం సాగిందన్నారు. అధికార ప్రభుత్వం అభివృద్ధికి అమడదూరంలో ఉంటోందని ఎద్దేవాచేసారు.మన ఖర్మ పోవాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరో అవకాశం ఇవ్వకుండా పాలనాదక్షత ఉన్న చంద్రబాబునాయుడును మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజందరూ తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించి అహ్వానించాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా కాలనీలోని ఇంటింటి ప్రచారం సాగించి ప్రజలకు అధికారపార్టీలో సాగుతున్న అభివృద్ధి నిరోధక కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున,మాజీ చైర్మన్ వై.పి రమేష్, వైఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సత్తి, తిమ్మరాజు, రామాంజనేయులు,జిపి నారాయణ,వాల్మీకి ప్రియాంక పాల్గొన్నారు.

25 గొర్రెలు మృతి

బెలుగుప్ప , డిసెంబర్ 19 ప్రభాతవార్త : మండల పరిధిలో నర్సాపురం, గుండ్లపల్లి గ్రామాలమద్య రోడ్డుప్రమాదంలో 25 గొర్రెలు మృతి చెందాయని తెలిపారు. వివరాల మేరకు పరుశురాం పురం గ్రామానికి చెందిన గొర్రెల కాపర్లు రోడ్డును దాటిస్తుండగా కదరంపల్లికి చెందిన టిప్పర్ ఢీ కొంది. అక్కడికక్కడికే 25గొర్రెలుమృతిచెందాయని గొర్రెల కాపర్లు తెలిపారు.

స్మశానానికి స్థలం మంజూరు చేయండి

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, డిసెంబర్ 19 ప్రభాతవార్త : మండల కేంద్రం లేపాక్షిలోని పాతూరు, వీవర్స్‌కాలనీ ప్రజలకు స్మశానానికి స్థలాన్ని కేటాయించాలని కోరుతూ సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, జనసేన మండల అధ్యక్షులు బాలాజీ, సిపిఐ మండల కార్యదర్శి శివప్ప మాట్లాడుతూ కాలనీవాసులకు పెద్దచెరువు వైపున వున స్మశానవాటిక జాతీయ రహదారి నిరా ్మణంలో పూర్తిగా పోయిందన్నారు. మరో స్మశానవాటికకు శవాలను తీసుకెళ్లాలంటే అటువైపు వున్న కాలనీవాసులు తమను రానివ్వడంలేదన్నారు. గత వారం రోజుల క్రితం వీవర్స్‌కాలనీకి చెందిన ఓ వ్యక్తి మృతి చెందడంతో పెద్దచెరువు కట్ట పక్కన ఖననం చేయడం జరిగిందన్నారు. ఈ చెరువుకట్ట పక్కన వున ప్రదేశం తమమేనంటూ శవాన్ని జెసిబితో తీసివేస్తానంటూ బెదిరిస్తున్నారన్నారు. తమ కాలనీలకు వెంటనే అవసరమైన స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు. స్మశానవాటికకు త్వరితగతిన స్థలాన్ని కేటాయించాలని తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చిన్నఓబన్న, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

అవకాశమిస్తే నిజాయితీగా అంకితమైన సేవలు అందిస్తా

-ఎంఎల్‌సి స్వతంత్ర అభ్యర్థి కమ్మూరు నాగేంద్ర

అలియాస్ బోయ నాగరాజు

ఎంఎల్‌సి స్వతంత్ర్య అభ్యర్థి కమ్మూరు నాగేంద్ర విద్యావంతులతో చర్చిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం - ప్రభాతవార్త : అనంతపురం రాయలసీమ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎంఎల్‌సి స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తున్నామని, సమస్య ఏదైనా శక్తివంచన లేకుండా పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేసేందుకు నిజాయితీగా అంకితమైన సేవలు అందిస్తామని, పట్టభద్రుల ఎన్నికల్లో అదిరించి, ఆశీర్వదించాలని ఎంఎల్‌సి అభ్యర్థి కమ్మూరు నాగేంద్ర అలియాస్ బోయ నాగరాజు విజ్ఞప్తి చేసారు. కళ్యాణదుర్గంకు వచ్చిన సందర్భంగా పలువురు వాల్మీకి నాయకులు, విద్యావేత్తలతో అయన కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వాల్మీకి సంఘం నేతలు మాట్లాడుతూ విద్యాధికుడైన కమ్మూరు నాగేంద్ర సాఫ్ట్‌వేర్ రంగంలో యుఎస్ఏ, యూరోప్,ఏషియా దేశాల్లో అంతర్జాతీయ వేదికలపై ఎన్నో సాంకేతిక సేవలు అందించారని, యువతకు కూడా సాంకేతిక రంగంలో ఉపాధి అవకాశాలు ఇవ్వాలని, తనవంతుగా సేవలు అందించేందుకు రాజకీయరంగంలో ప్రవేశించినట్లు పేర్కొన్నారు. అమలుకాని హామీలు ఇవ్వకుండా నిశ్శబ్దంగా పనిచేసే సైనికుడుగా నిరుద్యోగులు, విద్యావంతులు, పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకు కృషి చేసే కమ్మూరు నాగరాజుకు సంఘీభావం ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వాల్మీకి నేతలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో మురికి నీరు తప్ప అభివృద్ధి ఎక్కడ కనిపిస్తోంది మంత్రిగారూ..!

- ఉమా మహేశ్వరనాయుడు

రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టిడిపి నేతలు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త మున్సిపాలిటీలో ఎక్కడ చూసినా మురికి నీరు తప్ప అభివృద్ధి ఎక్కడ కనిపిస్తోంది మంత్రిగారూ అంటూ సోమవారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం తేదేపా ఇన్‌చార్జ్‌మాదినేని ఉమా మహేశ్వరనాయుడు ప్రశ్నించారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ 21, 22 వార్డుల్లో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ఉమా మహేశ్వరనాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉమా మహేశ్వరనాయుడుకు సాదరంగా ఆహ్వానం స్వాగతం పలికారు. అనంతరం గడపగడపకు తిరుగుతూ ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రచ్చకట్ట కార్యక్రమంలో ఉమా మహేశ్వరనాయుడు మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే ప్రస్తుత రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిధిలో ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. లే అవుట్లలో వసూళ్ల విషయంలో ఉన్న శ్రద్ధ పట్టణంలో పారిశుద్ధ్యంపై లేదని పట్టణంలో ఎక్కడ చూసినా మురికి నీరు ప్రవహిస్తూ కనిపిస్తోంది. ఈ దృశ్యాలు మంత్రికి కనిపించటం లేవా అంటూ ఆయన ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీ పరిధిలో గత మూడున్నర ఏళ్లలో ఏం అభివృద్ధి చేశారు. మంత్రి ఈ ప్రాంత వాసులకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి హఠాన్మరణం

దాదాపీర్ (ఫైల్‌ఫోటో)

కొత్తచెరువు, డిసెంబర్ 19, ప్రభాతవార్త : మండల కేంద్రమైన కొత్తచెరువుకు చెందిన దాదాపీర్(41) టివి మెకానిక్ హఠాన్మరణం చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో అశ్వస్థతకు గురైన దాదాపీర్‌ను ఆయన తమ్ముడు ఆరీఫ్ పెనుకొండ రహదారిలో గల ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్ళగా ఆసుపత్రిలో వైద్యుని వద్దకు వెళుతుండగా ఒక్కసారిగా తూలి క్రిందపడి మరణించినట్లు తెలియజేశారు. దీంతో అక్కడే ఉన్న వైద్యుడు పరిశీలించి మరణించినట్లు తెలియజేయడం జరిగిందన్నారు. ఆయనకు భార్య ఇరువుకు మారులు ఉన్నారు. ఒక కుమారుడు ఇంటర్ చదువుతుండగా, మరొక కుమారుడు 10వ తరగతి చదువుతున్నాడు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న దాదాపీర్ మరణం ఆ కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉంటూ నవ్వుతూ, నవ్విస్తూ ఉండే దాదాపీర్ హఠాన్మరణం చెందడం పట్ల స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

ఇంటిమెట్లు ధ్వంసానికి ప్రయత్నించిన నాయకులు

ధ్వంసం చేయడానికి ప్రయత్నించడంతో దెబ్బతిన్న మెటుకులు

కొత్తచెరువు, డిసెంబర్ 19, ప్రభాతవార్త : తమ ఇంటి మెటుకలను దౌర్జన్యంగా ధ్వంసం చేసేందుకు సర్పంచ్, ఆమెభర్త ప్రయత్నించారని తలమర్ల గ్రామానికి చెందిన ఎనుముల లక్ష్మిదేవి, ఆమె భర్త మాజీ ఎంపిటిసి సభ్యుడు బోయ శ్రీరాములు ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. తమ స్వస్థలంలో ఉన్న మెట్లను తలమర్ల సర్పంచ్ ఆమె భర్త పంచాయతీ సిబ్బందితో ఎలాంటి నోటీసులు ఇవ్వకుం డా దౌర్జన్యంగా రోడ్డుకు అడ్డంగా ఇంటి మెట్లు ఉన్నాయంటూ ధ్వంసం చేయబూనారని, లేదా ధ్వంసం చేయకుండా ఉండాలంటే తమకు తగిన డబ్బు మొత్తాన్ని చెల్లించాలని డిమాండ్ చేసినట్లు ఫిర్యాదు చేశారు. అదే రోడ్డులో ఇతరుల గృహాల మెటుకులు కూడా ఉండగా కక్ష కట్టి తమ ఇంటిపైనే వారు దౌర్జన్యం చేయడాన్ని ప్రశ్నించారు. దీనిపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ఇదేం ఖర్మమన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త : కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో చంద్రబాబునాయుడు ఆదేశాను సారం రాష్ట్రానికి ఇదేంఖర్మ కార్యక్రమానికి సంబంధించిన అంశాలను ప్రజలకు వివరిస్తూ వారి అభిప్రాయాలను సేకరిస్తూ తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పట్ణ కన్వీనర్ శర్మాస్‌వలి, తేదేపా నాయకులు మునీర్, గోపాల్, సునీల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ ఎన్టీఆర్‌కాలనీలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టీడీపీనేతలు

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు సూచనలు మేరకు.. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ ఎన్టీఆర్‌కాలనీలోని 24వ వార్డు పరిధిలో పట్టణ కన్వీనర్ శర్మస్‌వలి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి, సీనియర్ నాయకుడు మోరేపల్లి మల్లికార్జున, ఉన్నం మారుతిచౌదరి, అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు వైపి.రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోభాగంగా వారు మాట్లాడుతూ.. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా 24వ వార్డు ఎన్టీఆర్‌కాలనీలో ప్రతి ఇంటికీ వెళ్లి జగన్‌రెడ్డిప్రభుత్వం వల్ల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ హయాంఓల జరిగిన అభివృద్ధిని, అప్పుడు ఉన్న నిత్యావసర వస్తువుల ధరలు, డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు ఇప్పుడు ఉన్న ధరల తేడాను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిపి నారాయణ, పాపంపల్లి రామాంజినేయులు, అనంతపురం పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి వాల్మీకి ప్రియాంక, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి సత్తి, మాజీ కౌన్సిలర్ తిమ్మరాజు, ఉటంకి రామాంజినేయులు, గౌనిమంజునాథ్‌రెడ్డి, 19వ వార్డు మహేష్, సునీల్‌కుమార్, వెలుగు లోకేష్, 13వ వార్డు అధ్యక్షులు రామాంజినేయులు, 23వ వార్డు అధ్యక్షులు నారాయణస్వామి, పి.జయరామ్, కొత్తూరు నాగన్న, 8వ వార్డుగోపాల్, శీన, ఇటికల రామాంజినేయులు, శేఖర్, ఐదుకల్లు నారాయణస్వామి, బోర్ల గోపాల్, మాజీ డీలర్ బసవరాజు, చిన్న, శ్రీదేవి, కవిత, ఉమా, సుంకరప్ప, సచి గోపాల్, రామక్క, రామలక్ష్మమ్మ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వార్థ రాజకీయాలు మానుకుని ఎస్‌సి వర్గీకరణ చేపట్టాలి

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

విడపనకల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త : స్వార్థ రాజకీయాలు మానుకుని ఎస్‌సి వర్గీకరణ చేపట్టాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా కార్యదర్శి కేంగూరి ఎర్రిస్వామి, మండల అధ్యక్షులు తిప్పయ్య, ఎస్‌సి, ఎస్‌టి ప్రజాసమైక్య తాలూకా అధ్యక్షులు వీరప్ప పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీగా వచ్చి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ పిలుపు మేరకు అన్ని మండల కేంద్రాల్లో తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. 19న ఆర్డీఒ కార్యాలయం ఎదుట, 23న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి వర్గీకరణ చేపట్టకుండా కుటిల రాజకీయాలు చేస్తూ ఎస్‌సిలను మోసం చేస్తోందని విమర్శించారు. శీతాకాలం సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ ఖచ్చితంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎంపిడిఒ శ్రీనివాసులుకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు గురుప్రసాద్, నాగేంద్ర, అల్లేప్ప, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు ఉదయ్‌కుమార్, పునీత్, ప్రేమ్, చైతన్యకుమార్, ఆసిఫ్, మోహన్, దినేష్, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

సత్యసాయి మంచినీటి సరఫరా చెరువులో చేపలు మృతి

-ఆందోళన వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు

-నీటి నమూనాలు సేకరించి పరీక్షకు పంపుతాం - ఆర్‌డబ్ల్యుఎస్

విడపనకల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీసత్యసాయి మంచినీటి చెరువులో చేపలు మృతి చెందడంపై గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. సోమవారం చెరువులో చేపలు చనిపోయిన నీటిపై తేలడంతో ప్రజల్లో ఒకింత ఆందోళనకు గురయ్యారు. నీరు కలుషితంగా మారి చేపలు పోయాయా లేక ఆక్సిజన్ అందక చనిపోయాయా అన్న విషయంపై సందిగ్ధత నెలకొంది. మంచినీటి చెరువు ప్రారంభించినప్పటి నుండి ఎన్నడూ ఇలా చేపలు చనిపోలేదని ఇప్పుడు ఇలా జరగడంతో మండల ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే వేకువజామున ఒక వ్యక్తి చెరువు కట్టపై పురుగులమందు తీసుకుని ఆత్మహత్య చేసుకొనుచుండగా ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులోకి పరుగులు మందు బాటిత్‌తో సహా పడిపోయాడని అందువల్ల ఈ విధంగా జరిగిందంటూ కొంత మంది ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఓ పక్క మండలంలోని ఆయా గ్రామాల్లో మంచినీటి కోసం నానా అవస్తలు పడుతుంటే మరో పక్క ఇలా మంచినీటి చెరువులో చేపలు చనిపోవడం కొంత చర్చనీయాంశంగా మారింది. ఆర్‌డబ్ల్యుఎస్ కార్మికులు చెరువులో మృతి చెందిన చేపలను తొలగించే పనులుచేపడుతున్నారు. నీరు పరిశుభ్రంగా వుండేలా ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. చెరువులో నీటి నమూనాలను సేకరించి పరీక్ష నిమిత్తం ప్రయోగశాలకు పంపి నివేదికలో సూచించిన ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎఇ ధనుంజయగౌడ్ తెలిపారు.

ఆయుష్మాన్ భారత్ కార్యక్రమ భాధ్యతలలో అలసత్వం వద్దు...

- మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న

- పలు సచివాలయాలపై ఆయన ఆకస్మిక తనిఖీలు

కురువగేరి-1 సచివాలయం సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మున్సిపల్ కమీషనర్ బండిశేషన్న.

గుంతకల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మకమైన ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇ.కె.వై.సి. నిర వ్రహణ భాధ్యతలలో అలసత్వం తీరు వద్దని పలు సచివాలయాల సిబ్బంది పనితీరుపై సుతిమెత్తగా తనదైనశైలిలో మున్సిపల్ కమీషనర్ బండి శేషన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన గుంతకల్లు పురపాలక సంఘం పరిధిలోని కసాపురం-1, కురువగేరి-1, తదితర సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా తనిఖీలలో ఆయా సిబ్బంది ఆయుష్మాన్ భారత్‌కు చెందిన ఇ.కె.వై.సి.కు సంబందించిన పనులను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం తీరును గుర్తించారు. సదరు సిబ్బంది పనితీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ త్వరితగతిన పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశాలుగా తనదైనశైలిలో హుకుం జారీ చేశారు.

రాష్ట్రంలోనే శ్రీలక్ష్మీనారాయణస్వామివారి దేవస్థానం ఓ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కానుంది

- ఆర్‌డిఓ రవీంద్రబాబు- నూతన క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ

దేవస్థానం నూతన క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న ఆర్‌డిఓ రవీంద్రబాబుతో పాటు ఆలయ ధాతలు, కమిటీ సభ్యులు

గుంతకల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త : కసాపుర ం గ్రామ పరిధిలో మద్దికెర - దోసలుడికి రహదారి కూడలిలో గుంతకల్లు పట్టణంకు చెందిన తలారి పరశురాముడు, తలారి శకుంతల దంపతులు ధాతృత్వంలో చేపట్టిన ఆలయ నిర్మాణంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామివార్ల రాతిశిల దేవస్థానం రాష్ట్రంలోని వివిద పవిత్ర పుణ్యక్షేత్రాలలో ఒకటి కానుందని ఆర్‌డిఓ రవీంద్రబాబు తన ఆకాంక్షగా పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం నూతన దేవస్థానంలో ఆలయ ధాతల నేతృత్వంలో నూతన సంవత్సరం 2023 యేడాది క్యాలెండర్లను, డైరీలను, పలు చిత్రపటాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలారి పరశురాముడు దంపతులు తమ చిరకాలవాంఛగా ఓ దేవాలయం నిర్మాణానికి సంకల్పం చేస్తూ గుంతకల్లు మండల పరిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఒక ప్రసిద్ధ పుణ్యక్షేతంగా వెలుగొందుతున్న కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానం సమీపంలో శ్రీ లక్ష్మీనారాయణస్వామి వారి రాతిశిల దేవాలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టడం అభినందనీ

విద్యా సంస్థలు, ఇంజనీరింగ్ కళాశాల బస్సులను తనిఖీ చేసి వెంటనే సీజ్ చేయాలి - ఏఐఎస్ఎఫ్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు, ఇంజనీరింగ్ కళాశాల బస్సులను తనిఖీ చేసి వెంటనే సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఆలం మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్నటువంటి కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల, ఇంజినీరింగ్ కళాశాలలకు సంబంధించినటువంటి బస్సులను సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించుకుని బస్సులు నడుపుతున్నారు. అదే విధంగా విద్యా సంస్థల యజమాన్యాలు బస్సులు ఫీజు అని చెప్పి వేలకు వేలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దోచుకుం టున్నారన్నారు. కొన్ని బస్సులకు పర్మిషన్లు లేవు అలాగే మరికొన్నింటికి ఎఫ్సీలు కూడా డేట్ అయిపోయినా కూడా బస్సులు అలాగే రన్ చేస్తున్నారన్నారు. అధికారులు వెంటనే తనిఖీ చేసి కండిషన్స్ సరిగ్గా లేనటువంటి బస్సులను వెంటనే సీజ్ చేయాలని ఎఐఎస్ఎ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ అశోక్, హర్ష, అర్జున్ రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

జెసికి వివరిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ క్విజ్ పోటీలలో మెరిసిన ఎస్ఎస్‌బిఎన్ విద్యార్థి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

నేషనల్ ఎయిడ్స్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ క్విజ్ పోటీలలో ఎస్ఎస్‌బిఎన్ విద్యార్థి లిమ్రా భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆజాదిక అమృత్ మహోత్సవంలో భాగంగా రీజనల్ రెడ్ రిబ్బన్ క్లిప్ కమిటీ దక్షిణ భారతదేశంలోనిపాండిచ్చేరి ఎయిడ్స్ కంట్రోలర్ సొసైటీ వారు 16-12- 2022న పుదుచ్చేరిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో 8 రాష్ట్రాల విద్యార్థులు పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ విద్యార్థులు పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా ఎస్ఎస్ బి ఎన్ డిగ్రీ కళాశాలలో థర్డ్ ఇయర్ బిటిఎంసి చదువుతున్న లిమ్రా సలిత్ తృతీయ బహుమతిని నాకో సభ్యులు డాక్టర్ జ్యోతిక, పరుల్ చేతులు మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ రా జు, సెక్రెటరీ డాక్టర్ కె.నిర్మలమ్మ, ప్రెసిడెంట్ పివి రమణారెడ్డి, ట్రస్టు సభ్యులు డాక్టర్ ఎం. రవీంద్ర, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నగరు రసూల్ విద్యార్థి ని అభినందిస్తూ మన రాష్ట్రానికి అనంతపురం జిల్లాకు అలాగే మన కళాశాలకు చాలా గర్వ కార ణం అని ఈ సందర్భంగా విద్యా ర్థిని కొనియాడారు.

ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

దళితుల భూ సమస్యలు పరిస్కారం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోండి - స్పందన కార్యక్రమంలో ఆర్డిఓకి వినతిపత్రం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

దళిత భూ సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎపి ఎంఆర్‌పిఎస్ జిల్లా కమిటీ నేతలు స్పందన కార్యక్రమంలో ఆర్డిఓకి వినతిపత్రం అందించి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలోని పలు మండలాల్లో తళజతులు భూ సమస్యలుపరిస్కారం తీసుకోవాలని ఏపి ఎంఆర్‌పిఎస్ జిల్లా కమిటీ అనంతపురం జిల్లా కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో ఆర్డిఓకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే యాడికి గ్రామం సర్వే నెంబర్ 962 భూమి సర్వే విషయంలో కుళ్లాయప్ప కుమారుడు సురేష్ అనే వ్యక్తి సర్వే కొరకు చలానా కట్టి ఎన్నిసార్లు స్థానిక రెవెన్యూ అధికారులను కలిసి వారు స్పందించ లేదన్నారు. కావున సురేష్ భూ సమస్యల పరిష్కారం చేసి, నిర్లక్ష్యం వహిస్తున్న రెవెన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్డిఓకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి, ఎపి ఎంఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి మంత్రి సుదర్శన్, యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లపల్లి చంద్రశేఖర్, తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి మహేష్, రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు తూముచర్ల సాకే నరసింహులు, సూరి తదితరులు పాల్గొన్నారు.

వివిధ క్రీడలకు ఎంపికైన శ్రీపొట్టిశ్రీరాములు పాఠశాల విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

శ్రీ పొట్టి శ్రీరాములు నగర పాలక సంస్థ పాఠశాల విద్యార్థులు జరిగిన ఏపి స్కూల్ గేమ్స్ కొన్ని క్రీడాంశములలో సెలెక్ట్ అవ్వడం జరిగింది. క్రికెట్ అండర్-17లో ప్రకాష్‌రెడ్డి, షూటింగ్ బాల్ వెంకట గణేష్ ప్రేమ్‌సాయి, బేస్ బాల్ అశోక్, ప్రేమ్‌చరణ్, బాక్సింగ్ వాహిద్‌లు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, వ్యాయామ ఉపాధ్యాయులు జ్యోతి, బిందు, మధు, ఉపాధ్యాయులు తులసి, ప్రసాదు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

ఇండో నేపాల్ టెన్నిస్ బాల్ క్రికెట్‌కు అనంతపురం క్రీడాకారుడు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఇండో-నేపాల్ టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌కు అనంత పురం క్రీడాకారుడు షేక్ నేహాన్ హంజ ఎంపిక య్యాడు. అక్టోబర్ నెల 18, 19, 20 తేదీలలో హరి ద్వార్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో అద్భుతమైన క్రీడ ప్రతిభ కనబరిచి జాతీయ జట్టులో స్థానం దక్కించుకున్నా డు. ఈ నెల 29 నుంచి జనవరి 1వ తేది వరకు నేపాల్‌లోని పోక్రాలో భారత్-నేపాల్ మధ్య జరిగే వన్డే సిరీస్‌లో చోటు తగ్గించుకున్నాడు. జాతీయ జట్టుకు ఎంపికైన షేక్ నేహాన్ హంజను ఏజిఎం రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ బాల్ క్రికెట్ అసోషియేషన్ కార్యదర్శి ఆర్.డిప్రసాద్, అనంతపురం జిల్లా కార్యదర్శి చందన అన్వర్ బాషా, నారాయణస్కూల్ ప్రిన్సి పాల్ నీలిమ, డీన్, సురేష్, క్రీడాకారున్ని అభినందించారు. నారాయణ స్కూల్ నుంచి తమ విద్యార్థి ఇండో-నేపాల్ సిరీస్‌కు ఎంపిక పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఏజిఎం రామకృష్ణ

అనంతపురం ఏఆర్ డిఎస్పీగా వి.శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరణ

అనంతపురం క్రైం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఏఆర్‌డిఎస్పీని అభినందిస్తున్న దృశ్యాలు

అనంతపురం ఏఆర్ డిఎస్పీగా వి.శ్రీనివాసులు సోమవారం బాధ్య తలు స్వీకరించారు. అనంతరం రేంజ్ డిఐజి కార్యాలయం వెళ్లి అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్‌ని, జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లిని, అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడును మార్యద పూర్వకంగా కలిశారు. కడప జిల్లా ఏఆర్ అడ్మిన్ రిజర్వ్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై అనంతపురం ఏఆర్ డిఎస్పీగా బదిలీపై వచ్చారు. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురంకు చెందిన ఈ యన 1996లో పోలీసు శాఖలో చేరారు. కడప ఏఆర్ హైదరాబాద్ సిటీ ఆర్మీ రిజర్వ్, టిటిడి విజిలెన్స్, తిరుపతి ఏఆర్ విభాగాలలో ఆర్ఎస్ఐ, ఆర్ఐగా పనిచేశారు.

తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయండి
- మాజీ మంత్రి పరిటాల సునీత
- వైకాపా నుంచి పలు కుటుంబాలు టిడిపిలో చేరిక

అనంతపురం రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసి పార్టీ విజ యానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రిపరిటాల సునీత తెలియజేశారు. అనంత రూరల్ మండలం అక్కం పల్లి గ్రామానికి చెందిన పలు వైకా పా కుటుంబాలు కుళ్లాయప్ప, సిద్దమ్మ, రసూలమ్మ,వన్నూరమ్మలు మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో టిడిపిలో చేశారు. వైకాపా నుంచి టిడిపిలో చేరిన వారికి పరిటాల సునీత టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ అనంత రూరల్ మండలంలో తెలుగు దేశంపార్టీ బలోపేతంకోసం ప్రతి నాయకుడు, కార్యకర్త, యువతను సమన్వయం చేసుకుని ఒకసైనికుడిలాపనిచేస్తు అధికార పార్టీ అరాచకాలపై పోరాటంచేసి రూరల్ మండలంలోని ప్రతి యువ తకు అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో రూ రల్ మండలకన్వీనర్ జింకా సూర్య నారాయణ, రామాంజి, మురళి మోహన్,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలోకి చేరిన వారితో మాజీ మంత్రి పరిటాల సునీత,నాయకులు

ఎస్కేయూ అంతర్ కళాశాలల మహిళ కబడ్డీ జట్టు ఎంపిక

ఎస్కేయూ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఎస్కేయూ అంతర కళావాల మహిళ కబడ్డీ జట్టును సోమవారం ప్రకటించారు. ఈ జట్టు ఈనెల 21న చెన్నైలో జరిగే పోటీలలో పాల్గొనున్నట్లు, ఎంపికైన క్రీడాకారులు వైస్ ఛాన్స్‌లర్ ప్రొ.రామ కృష్ణారెడ్డి అభినందించారు.

క్రీడాకారులతో విసి రామ కృష్ణారెడ్డి

రెవిన్యూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నాం
అనంత తహశీల్దార్ శ్రీధరమూర్తి

అనంతపురం రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని రైతుల రెవిన్యూ సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అనంత తహశీల్దార్ శ్రీధర మూర్తి తెలిపారు. సోమవారం మండల కార్యాలయంలో ఆయన స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకంచారు. ఈ స్పందన కార్యాక్ర మానికి వివిధ సమస్యలకు గల మూడు ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు. స్పందనలో వచ్చిన ఫిర్యాదుల ఎప్పటికి అప్పుడే పరిష్కరానికి కృషి చేయడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్ర మంలో డిటీలు రాజా, దివాకర్,జెఈఈ శ్రీనివాసరెడ్డి,వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వ రప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ ఈశ్వ ర్‌రెడ్డి,ఈఓఆర్‌డి అలివేలమ్మ ,ఏపిఎం నల్లప్ప, వెటర్నరీ డాక్టర్ శ్వేత, హౌసింగ్ ఏఈ పవన్,ఐసిడిఎస్ సూపర్ వైజర్లు,ఏపిఎం ఎర్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న తహశీల్దార్ శ్రీధరమూర్తి

బిసి సాధికార కమిటీ సమావేశంలో అనంత టీడీపీ నేతలు

శింగనమల, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మంగళగిరి తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం టిడిపి సాధికార బిసి కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో బిసిల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురంజిల్లా నుంచి బిసి నాయకులు టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిది డా.గంజే నాగరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ శ్రీధర్, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, యాదవ, కురబ సాధికార కమిటీల కోఆర్డినేటర్ బుల్లే శివబాల, బిసి రాష్ట్ర నాయకులు బ్యాళ్ల నాగేంద్ర, కురుబ సాధికార కమిటీచైర్మన్ గంగల కుంట రమణ, వడ్డెర సాధికార కమిటీ చైర్మన్ వడ్డే వెంకట్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిసి సాధికార కమిటీ అధ్యక్షులు కొల్లు రవీంద్రను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీకి వెన్నంటి ఉండి అధికారంలోకి రావడానికి బిసిలను చైతన్య పరుస్తామని వారు పేర్కొన్నారు.

కొల్లురవీంద్రకు పూల బొకేను అందిస్తున్న టిడిపి నేతలు

ఇందన పొదుపు వారోత్సవాలు

.శింగనమల, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఇంద నపు పొదుపు వారోత్సవాలు నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు అసిస్టెంట్ ఇంజినీర్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎడి శ్రీనివాసరెడ్డి హాజరై వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు అంద జేశారు. మొదటి బహుమతి శిరీష, రెండో బహుమతి కార్తిక్, 3వ బహుమతి నవ్యశ్రీ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు సుజాతమ్మ, ఉపా ధ్యాయులు జీలాన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

సిపిఐ నేత రామకృష్ణను సన్మానించిన అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీ

అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

భారత కమ్యునిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి అనంతపురం మాజీ శాసన సభ్యులు కె.రామకృష్ణని అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత మొట్టమొదటి సారిగా అనంతపురం జిల్లాకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విచ్చేసిన సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయంలో కలిసి ఘనంగా సత్కరించారు. ఈయనతోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఐ నాయకులు పాలెం నారాయణస్వామి, మల్లికార్జున తదితరుల ను సత్కరించారు. ఈ కార్యక్ర మంలో అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ కృష్ణ, బోయ కృష్ణకుమార్, బావిగడ్డ రమణయ్య, డైరెక్టర్లు రొళ్ల భాస్కర్, సుంకర రమేష్, గోల్డ్ బాషాతోపాటు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ కాపు కార్పోరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీమోహన్, మార్కెట్ శ్రీధర్, అనిల్ నాయుడు, జయకృష్ణ, అక్కులు యాదవ్, రాజశేఖర్ రైలు స్వామి, నారా యణ రాయల్, మహ్మద్ రఫి, వడ్డ లోక్‌నాథ్, వడ్డే సుబ్రహ్మణ్యం, వడ్డే వెంకటాద్రి, బోయ నాగరాజు, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

కె.రామకృష్ణను సన్మానిస్తున్న జెఎల్ మురళీధర్

శ్రీశ్రీ కళావేదిక సేవలు అభినందనీయం
- ఒంగోలులో ఘనంగా జాతీయ శతాధక కవి సమ్మేళనం - పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, మేయర్ సుజాత, డా.కత్తిమండ ప్రతాప్‌హాజరు - ఏపి శాఖ అధ్యక్షులు గుత్తా హరికి ఆత్మీయ సత్కారం

అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక కళా సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక సేవలు అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి అన్నారు. శ్రీశ్రీ కళావేదిక ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలోఆదివారం ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జాతీయ శతాధిక కవి సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు శ్రీశ్రీ కళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి జి.ఈశ్వరి భూషణం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి చైర్ పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టే లలిత, జాతీయ కమిటీ నాయకులు పుల్లేటి కుర్తి శ్రీనుబాబు, నూక సంపత్‌కుమార్, కట్ల భాగ్యలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమనాయుడు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర యువ జన కమిటీ అధ్యక్షులు వడ్డీ సుధాకర్ ఇతర సభ్యులు ఈసందర్భంగా పదవీ స్వీకారం చేశారు. అనంతరం వతాధిక కవి సమ్మేళనం ఘనంగా సాగింది. ప్రారంభ సభల్లో వక్తలు మాట్లాడుతూ.. ఐఎస్ఓ గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళా వేదిక స్ఫూర్తి దాయకంగా పనిచేస్తుందన్నారు. 1933 నుంచి 1940 వరకు శ్రీశ్రీ రాసిన మహాప్ర స్థానం, జగన్నాథుని రథచక్రాలు, గర్జించు రష్యా వంటి గొప్ప కవితలను సంకలనం చేసి మహా ప్రస్తానం అనే పుస్తకంగా ప్రచురించాడన్నారు. జనవరి 22వ తేదిహై దరాబాద్‌లో జాతీయ యువకళా ఉత్సవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి 35 ఏళ్లలోపు యువతీ యువకులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా కమిటీ నాయకులు పిల్లి హజతరయ్య, గొట్టి ముక్కల నాసరయ్య, అలంకారి విజయకుమార్, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి అరవ జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

పలు పుస్తకాల ఆవిష్కరణ : ఇదే సభలో కృష్ణవేణి పరాంకుశం కవితా సంపుటి నా అంతరంగాలు కృష్ణ తరంగాలు, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర కార్యదర్శి రవి కుమార్ కవితా సంపుటి చెరగని లిపి తదతర పుస్తకాలను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. ఈ పుస్తకాలను ఈశ్వరిభూషణం చక్కగా సమీక్షించారు.

ఏపి శాఖ అధ్యక్షులు గుత్తా హరికి ఆత్మీయ సత్కారంచేస్తున్న దృశ్యం

బిసిలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది టిడిపినే..
- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, డిసెంబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్రంలో బిసిలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆకులేడు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం తెలుగు దేశం పార్టీ అనంతపురంపార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, ప్రదాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు ఆదేశాల మేరకు.. తెలుగు యువ తరాష్ట్ర అధికారప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిసిల కొరకు అనేక సంక్షేమ పథ కాలను ప్రవేశ పెట్టిన ఘనత తెలుగు దేశం పార్టీకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ముంతా నరేష్, బండి పరుశురాం, రామాంజినేయులు, ఆకులేడు గ్రామ నాయకులు పవన్, అక్బర్, వడ్డే ఆంజినేయులు, వడ్డే నాగరాజు, బాబు, నరేష్, రమేష్, రవి, బాల కుళ్లాయప్ప, నారాయణస్వామి, సుబ్బ రాయుడు, హరి, వెంకటేష్, నారప్ప, ఓబులేసు, రామాంజినేయులు, దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, ఎం.ఆదినారాయణ, బ్యాళ్ల సుదర్శన్, నగరూరు పెద్దన్న, బెస్త నారా యణ స్వామి, మహ్మ ద్‌గౌస్, బెస్త అమర్‌నాథ్, ప్రసాద్‌నాయక్, నరసింహానాయక్, రంగ స్వామి, దైవయ త్నం, రత్నమయ్య, చంద్రశేఖర్, పుల్లయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను విడుదల చేస్తున్న టీడీపీ నేతలు

పత్తిలో పంట కోత ప్రయోగాలు : ఏఓ చిన్నమ్మ

శింగనమల, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొరివిపల్లి, నిదనవాడ గ్రామాల పరిధిలో వరి, పత్తి పంటల్లో పంట కోత ప్రయోగాలు నిర్వహించినట్లు ఏఓ చిన్నమ్మ పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొరివిపల్లి గ్రామంలో మహేష్ అనే రైతు వరి పంటలో పంట కోత ప్రయోగాలు నిర్వహించగా 5 మీటర్ల వ్యత్యాసంలో 8.860 కెజిలు, నాగరాజు పొలంలో 9.100 కెజిల దిగుబడి వచ్చిందని, నిదనవాడ గ్రామంలో పత్తి పంటలో 2.420 కెజిలు, మరొక రైతు పొలంలో 900 గ్రా ముల దిగుబడి విచ్చనట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ మల్లికార్జునరెడ్డి, ఎఎస్ఓ నాగలక్ష్మి, వ్యవసాయ సిబ్బంది పవన్‌కు మార్, జయలక్ష్మి, విఆర్ఏ సునీల్‌కుమార్, గ్రామ సర్పంచు శామలమ్మ, ఎంపిటిసిలు రైతు, రామాంజినేయులు పాల్గొన్నారు.

పత్తిలో పంట కోత ప్రయోగం చేస్తున్న దృశ్యం

వరిలో పంట కోత ప్రయోగాలు చేస్తున్న అధికారులు

పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి
- ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు మధు, కో-కన్వీనర్ కదిరెప్ప

బుక్కరాయసముద్రం, డిశంబర్ 19 ప్రభాతవార్త

శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని జిల్లా అధ్యక్షులు కెబి మధు,జిల్లా కో-కన్వీనర్ కదిరెప్ప ప్రభుత్వ న్ని డిమాండు చేశారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పిఎస్ జిల్లా కో-కన్వీనర్ కదిరెప్ప ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ ఐ) కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు ఎస్సీ వర్గీకరణ లేకపోవడంతో చదువుకున్న నిరుద్యోగులు ఉపాదికోల్పోతున్నారు. మాదిగలు అభివృద్ధికావడంలేదు, షెడ్యూల్డ్ కులాల్లో 59 ఉపకులాలు ఉన్నా యన్నారు. ఇందులో జనాభ ప్రకారం రిజర్వువేషన్లు కల్పించాలన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి వర్గీకరణ కోసం పోరాటాలు చేస్తున్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగకు అండగ నిలబడుదాం. ఆయన పోరాటాల వలనే మాదిగలకు అనేక సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ కదిరెప్ప, ఎంఆర్‌పిఎస్ నాయకులు నాగలింగ, వెంకటేష్‌లు, ఆదెమ్మ, నిషార్ అహమ్మద్, రాముకృష్ణ, శ్రీరాములు, నాగరాజు, కొండ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐకి వినతిపత్రం అందజేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

వైద్యసిబ్బందిని అయోమయానికి గురి చేస్తున్న జీఓ 143
- జీవోపై స్పష్టత ఇవ్వాలి - ఏపి ఏఎన్ఎంఎస్ హెచ్ఎస్ఎఫ్ పిహెచ్ఎన్ అండ్ సిహెచ్ఓ సంఘం అధ్యక్షురాలు సాంబశివమ్మ

అనంతపురం అర్బన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ ఎంఎస్ నెంబర్ 143లో పేర్కొనట్లు సిహెచ్ఓ/ఎంపిహెచ్ఇఓ/సిహెచ్ఎన్/హెచ్ఇ/డిపిఎంఓలలో ఒక్కరికి మాత్రమే పిహెచ్‌సిలో ఉంటారని మిగిలిన వారిని ఎలా సర్దుబాటు చేస్తారో పేర్కొన లేదని ఈ జీవో వల్లవేలాది మంది వైద్యసిబ్బందిని అయోమయానికి గురి చేస్తున్నాయని దీని గురించి స్పష్టత ఇవ్వాలని ఏపి ఏఎన్ఎంఎస్ హెచ్ఎస్ఎఫ్ పిహెచ్ఎన్ అండ్ సిహెచ్ఓ సంఘం అధ్యక్షురాలు సాంబశివమ్మ పేర్కొన్నారు. వివిధ సంఘాలు కూడా రిప్రజెంటేషన్ ఇచ్చామని, ప్రభుత్వం ఈ విషయంపై 14 పస్టులు ఉంటాయని అందులో పిహెచ్ఎన్/హెచ్ ఇ, సిహెచ్ ఓ/ఎంపిహెచ్ఇఓ అని ఓరల్‌గా ప్రభుత్వ అధికారులు ప్రకటించారు. కానీ 143 జిఓ సవరణ ద్వారా మాత్రమే ఇది జరుగుతుంది కానీ ప్రభుత్వం సవరణ చేయలుదు. ఈ మధ్య డిహెచ్ జిఓ

సమస్యల్యే అజండాగా అభివృద్ధి...కాపు

డి.హిరేహాళ్ డిసెంబరు 19 ప్రభాతవార్త

సుదీర్ఘ పాదయాత్రలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల నుండి తెలుసుకున్న సమస్యలను తన అజెండగా అభివృద్ధికి బాటలు వేశారని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం డి.హిరేహాళ్ మండలం కాదలూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ భవనాలను ఆయన జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ తో కలసి ప్రారంభించారు. ఈ నెపథ్యంలో గ్రామ సర్పంచు లీలావతి అధ్యక్షతన సచివాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల ముందు పాదయాత్రలో వివిధ సామాజిక వర్గాల నుండి సేకరించిన సమస్యలను రెండు పేజీల మ్యాని పోస్టును తీసుకొచ్చి ఆ మ్యాని పోస్టును ఒక బైబిల్, ఒక బగవద్గీత, ఒక ఖురాన్ బావించి అందులో పొందపరిచిన అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా 95 శాతం హామీలను నెరవేర్చారని ఆయన తెలిపారు. నేడు ప్రజలకు సుపరి పాలన, అభివృద్ధి అందాలన్న సంకల్పంతో కాదలూరు గ్రామంలో రూ.80 లక్షలతో సచివాలయం, విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం భవనాలు నిర్మించి సామాన్యులకు, రైతులకు అన్ని సేవలు అందు బాటులో ఉంచారని ఆయన చెప్పారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాపు

మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్

ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు...జెడ్పీ చైర్‌పర్సన్ – సచివాలయ వ్యవస్థతో అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని, సామాన్య ప్రజలకు ఆరోగ్య సేవలు అందాలని, రైతులకు రైతు భరోసా కేంద్రం ద్వారా ఎరువులు, విత్తనం లాంటివి సులువుగా అందాలన్న సదుద్దేశంతో ఈ వ్యవస్థను సిఎం జగనన్న అందుబాటులోకి తెచ్చారని జెడ్పీ చైర్‌ఎర్సన్ గిరిజమ్మ తెలిపారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా చిట్టచివరి అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో మన సిఎం ముందుకు సాగుతున్నారని అన్ని సామాజిక వర్గాల ప్రజలు నేడు సిఎంకు అండగా నిలుచారన్నారు.

మహిళలు అన్ని రంగాలందు అభివృద్ధికి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి, రైతుల జీవితాల్లో ఆనందం నింపుతూ వివిధ రంగాల్లో అభివృద్ధికి చేయూతనిస్తూ ఇచ్చిన మాటను, చెప్పిన హామీ లను నెరవేరుస్తూ అందరి అభిమానం చూర గొంటున్నారని చెప్పారు. వైకాపా పాలనలో ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందిందని విద్యార్థుల విద్యాభివృద్ధికి జగనన్న నూతన వరవడిని ప్రవేశ పెట్టారని లబ్ది పొందిన వారందరు వైకాపా అండగా నిలిచారని ఇది ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రభు త్వంపై నిందలు వేస్తు న్నారని ఆమె ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో తహశి ల్దారు సుబ్రమ ణ్యప్రసాద్, ఎంపీడీఓ భాస్క ర్‌బాబు, పిఆర్ డిఈ రామ్మో హన్‌రెడ్డి, జేఈ లక్ష్మీనారాయణ, కార్యదర్శి కృష్ణయ్య, ఎంపీపీ మల్లాపురం పవిత్ర, జెడ్పీటీసీ హసీనా బాను, ఎంపీటీసీ అనిత, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మెన్ బోజరాజునాయక్, వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి, వైకాపా జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్ర నాథ్‌రెడ్డి, సర్పంచులు లక్ష్మిదేవి, శ్రీనివాసులురెడ్డి, మల్లికా ర్జున, వైకాపా నాయకులు మైనార్టీ నాయకుడు రహంతుల్లా, రాళ్ళ తిమ్మారెడ్డి, శివరామరెడ్డి, నాగయ్య, పరమే శ్వర, నాగరాజు, బొమ్మయ్య, మల్లికేతి మల్లికార్జున, గంగన్న, ముక్క న్న, ఎరిస్వామి, ప్రకాష్‌రె డ్డ, మంజునాథ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమ పథకాలనె అందిస్తున్న ఘనత జగన్‌దే

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

పామిడి, అక్టోబర్ 10 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెండ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 9, 13వ వార్డుల్లో సోమ వారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి అధికారులు, వైసీపీ శ్రేణులతో కలిసి ప్రతి ఇంటికి ప్రభు త్వం అదిస్తున్న పథకాలను వివరిస్తూ ముద్రించిన బ్రోచర్లను అంద జేశారు. జాతిపిత మహాత్మాగాందీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని స్థాపించి స్వర్గీయ వైఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలన్నీ ప్రజల ధరికి చేర్చాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా సచవాలయ వ్యవస్థను రూపొందించి ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చారన్నారు. రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా అన్నివర్గాల ప్రజలు ఆర్థికాభివృద్ధి సాదించేందుకు చేయూతను అందిస్తున్న జగన్మోహన్‌రెడ్డి మరో 30 ఏళ్ళు ముఖ్యమంత్రిగా కొనసాగించాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆకాక్షించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ భోగాతి మురళీ మోహన్‌రెడ్డి, జడ్పీ టీసీ సభ్యురాలు లావనూరు శోభామ ధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధు సూదన్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బిబిఎస్ ఆసిఫ్, నాయకులు జోజోడే కుమార్, పి.కొండాపురం సునీల్‌రెడ్డి, పార్వతీశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, తవిశెల కృష్ణారెడ్డి, మునగల రంగనాయకులు, నక్కా ఓబుళేసు, రామచంద్ర, హరినాథ్‌రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బది తదితరులు పాల్గొన్నారు.

పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి.

గడపగడప ద్వారా గ్రామాల అభివృద్ధి - ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

అమరాపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలో హేమావతి గ్రామం నందు గడగపగడకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ఎమ్మెల్యేతోపాటు రాష్ట్ర కుంచిటిగ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నళిని, జెట్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, ఎంపిపి ఈరన్న, వైఎస్ ఎంపిపి కృష్ణమూర్తి, రంజీత్‌కుమార్, ఎంపిడివో మునిస్వామి, ఆలయ కమిటి చైర్మన్ మంజునాథ్ ఎంపిటిసి జయరాం, సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, పిడి నరసింహమూర్తి, గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కర పత్రాలు అందించి ముఖ్యమంత్రిని మరోమారు సహకరించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. అదే విధంగా గ్రామానికి కావాలిసన అబి. వృద్ధి సంక్షేమ పథకాలను స్థానిక నాయకులకు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమం నందు స్థానిక నాయకులు డీలర్ రంగనాథ్, ప్రసాద్, జెకె నరసింహమూర్తి, త్రిలోక్‌నాథ్, టైలర్ కెంచెప్ప, తిప్పేస్వామి, శివకుమార్, మంజు తదితరులు పాల్గొన్నారు.

గడపగడప ప్రారంభించిన ఎమ్మెల్యే

వేదావతి లిఫ్టు పరిశీలన పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

- జననీరాజనాల మధ్య సాగిన పాదయాత్ర

ఉరవకొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

వేదావతి లిఫ్ట్ పనులు పరిశీలనకు టీడీపీ ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ సోమవారం చేపట్టిన పాదయాత్రలో ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యా వుల కేశవ్ పాల్గొన్నారు. కర్నూల్ జిల్లా ఆలూరు నియో జక వర్గం హలహర్వి నుండి ఈ యాత్ర ప్రారంభంగా ఎమ్మెల్యేతో పాటు పలువురు టీడీపీ ముఖ్య నాయకులు కూడా పాల్గొనగా జనం నీరాజనం పలికారు. నాయకులపై పూలజల్లు కురిపిస్తూ అనుసరించారు. పాదయాత్ర ప్రారంభం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడారు.

పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

టీనేజీ ప్రెగ్నెన్సీలను నివారించండి - జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

జిల్లాలో టీనేజీ ప్రెగ్నెన్సీలు నమోదు కాకుండా సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లాకలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠ శాలల్లో అటెండెన్స్‌ను వారం, వారం పర్యవేక్షిస్తూ బాల్య వివాహాల భారిన పడే అవకాశం ఉన్న విద్యార్థులను గుర్తించాలన్నారు. అటెండెన్స్ తక్కువగా ఉన్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు బాల్య వివాహాలు, తదనంతర చిన్న వయస్సులో గర్భం దాల్చడం, తల్లి-బిడ్డల ఆరోగ్యం మీద వాటి ప్రభావాల గురించి అవగాహన కల్పించాలన్నారు. మహిళా పోలీసులు, విద్యా కార్యదర్శులతో సున్నిత అంశాలపై పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహిచాలన్నారు. జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు నమోదైన టేజీ ప్రెగ్నెన్సీలపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలన్నారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్‌ప్రశాంత్‌కుమార్‌లు వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గడపగడపకు మన ప్రభుత్వం కింద సచివాలయాల వారీగా చేపట్టిన పనులలో వేగంపెంచాలని ఎంపిడి ఓలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆన్సెట్ సీఈఓ కేశవనాయుడు, డ్వామా పీడి వేణుగోపాల్‌రెడ్డి, పిడిఓ ప్రభాకర్‌రావు, జడ్పి డిప్యూటీ సీఈఓ శ్రీనివాసులు, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

నైపుణ్యాలు పెంచుకుంటేనే ఉపాధి అవకాశాలు

- ప్రశంసాపత్రాలు అందజేసిన అనంత మేయర్

అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

.ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకుంటనే మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అనంతపురం నగర మేయర్ వసీం పేర్కొన్నారు. సోమవారం సాయిట్రస్టు ఆధ్వర్యంలోకంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అం దజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ఆశయా లు నెరవేర్చే బాధ్యత విద్యార్థులపై ఉందని అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో లబ్ది పొంది లక్ష్యాలను సాధించాలని ఆకాక్షిం చారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ రాఘవేంద్ర, ట్రస్టు ఏఓ నారాయణనాయక్ తదతరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

బ్లడ్‌డొనేషన్ రిజిస్ట్రేషన్ వెబ్ సైట్ పోస్టర్ లాంచ్ చేసిన ఎమ్మెల్యే తోపుదుర్తి

అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

.డిసెంబర్ 21వ తేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా చేపట్టే రక్త దాన శిభిరానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ వెబ్ సైట్ పోస్టర్లను ఎమ్మె ల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోమవారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ, ప్రతి వర్గానికి, ప్రతి ప్రాంతా నికీ, ప్రయోజనం చేకూర్చుతున్న గొప్ప మనసున్న ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి అన్నారు. 50వ పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, సత్యసాయి జిల్లాల సోషల్ మీడియా కోఆర్డినేటర్లు నరేంద్రనాథ్‌రెడ్డి, షాషు అనంతపురంజిల్లా సోషల్ మీడియా అబ్జర్వర్ లయన్ భాస్కర్‌రెడ్డి, ఐటి విభాగం నాయకులు హరిప్రసాద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023 లోగోను ఆవిష్కరించిన కలెక్టర్

పుట్టపర్తిరూరల్, డిసెంబర్ 19, ప్రభాతవార్త

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించాలనే లక్ష్యంతో 2023 మార్చి 3,4 తేదీల్లో విశాఖపట్నం నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వె స్టర్స్ సమ్మిట్-2023కు సంబం ధించిన లోగోను శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సోమవారం ఆవిష్కరించారు. పుట్టపర్తి లోని కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పరిశ్ర మల శాఖ అధికారులతో కసలి ఈ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023కు సంబంధించిన లోగోను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పరిశ్రమల శాఖ జిల్లా అధికారి చాంద్‌బాషా, ఎపిఐఐసి జెడ్ఎం టి.మురళీ, ఎల్‌డిఎం సాయినాథ్‌రెడ్డి, ఎపిస్కిల్ డెవలప్‌మెంట్ అధికారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

లోగోను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు దృశ్యం

జగనన్న జన్మదినం సందర్భంగ ఆటల పోటీలు ప్రారంబించిన ఎమ్మెల్యే

బుక్కరాయసముద్రం, డిశంబర్ 19 ప్రభాతవార్త

పిల్లలు రోజూ ఆటలు ఆడాలి అది దైనందిన జీవితంలో భాగం కావాలి ఆటలే ఆరోగ్యం అదే మహాభా గ్యమని శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని ఎస్ఆర్ఐటీఐ ప్రాంగణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలు సందర్భంగ ఆటలు పోటీలు ప్రారంభించారు. ఈ సం దర్భంగ వారు మాట్లడుతు ఆటలు ఆడడంవల్ల విద్యార్థుల్లో చురుకుదనం పెరుగుతుంది, బుద్ధి వికసిస్తుందన్నారు. ప్రపంచం అంతా పోటీతత్వంతో నిండిపోయి ందన్నారు. ఆటలు ఆడడం వల్ల గెలవాలనే తపన క్రీడాకారుల్లో అణువణువు ఉంటుం దన్నా రు. భవిష్యత్‌లో వారి సక్సెస్ కి ఎంతో దోహద పడుతుందన్నారు. ప్రస్తుతం కొద్దిమంది ఉదయమే లేచి ఆటోల్లో బయలుదేరి సాయింత్రం ఇళ్ళకు చేరుకొని టీవిలు, మొబైల్ ఫోన్ల ఉచ్చులో పడిపోయి శరీరానికి వ్యాయమమే ఇవ్వడంలేదన్నారు. దీని వల్ల అనారోగ్య సమస్యలు ఏర్పాడుతాయన్నారు. ఆటలు మానసిక వికాసానికి ధోహద పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ హరి తరాజగోపాల్, వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసి ంహయ్య, జిల్లా వైస్‌చై ర్మన్ నాగరత్న మ్మ, ఎంపిపి సునీత, జడ్పిటీసి నీలం భాస్కర్, మనే రి కొండమ్మపరమేష్ తోపాటు వైసిపి నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితిరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెలే పద్మావతి

పార్టీ కోసం కష్టపడిన వారికే సచివాలయ కమిటీలో ఎంపిక

- సమావేశంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ

గోరంట్ల, డిసెంబర్ 19 ప్రభాతవార్త

పార్టీ కోసం కష్టపడేవారికి కమిటీలో అవకాశం కల్పించాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు 2024 ఎన్నికల్లో వైసిపి విజయం సాధించేందుకు, అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషిచేయాలని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. సోమవారం గోరంట్ల వైసిపి కార్యాలయంలో ఆయన కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సచివాలయం పరిధిలో ముగ్గురు కన్వీనర్లు ఎంపిక చేయాలన్నారు. ఒకరు మహిళ, ఇద్దరు పురుషులు వుండాలన్నారు. రిజర్వేషన్ పద్ధతిలో ఎంపిక చేయాల్సి వుంటుం దన్నారు. ఈ నెల 23లోపు ఆయా గ్రామాల్లోని పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు చర్చించుకుని కన్వీనర్ల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రతి 25 గృహాలకు ఒక మహిళ మరొకరు పురుషులు వుండాలని జనవరి 1వతేదీన పెన్షన్ల పంపిణీలో కొత్తగా ఎంపికైన కన్వీనర్లు సారధులు, వాలంటీర్లతో పాటు పాల్గొనాల్సి వుంటుందని ఈ కార్య క్రమాన్ని వేగవం తంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపి ప్రమీలమూర్తి, జెడ్పి కో ఆప్షన్ మెంబర్ డాక్టర్ బాష, సుబ్బారెడ్డి, సర్పంచు సరోజా నాగే నాయక్, నర్సిరెడ్డి, ఆంజనేయులు, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, మోటర్ల సుధాక ర్‌రెడ్డి, వీరనారాయణరెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనరసు, పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, సుధాకర్‌రెడ్డి, నూర్‌మహమ్మద్, అబ్దుల్ జబ్బార్, మేదర శంకర, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

నగరంలో రూ.50 లక్షలతో రోడ్ల మరమ్మతులు

- ప్రతిపక్ష పార్టీని ఫోటో షో పనులు - శాశ్వత పనులే మా ప్రభుత్వ విధానం - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త

నగరంలో వర్షాల వల్ల వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లను రూ.50 లక్షలతో మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు నగర మేయర్ మహ్మద్ వసీం స్పష్టం చేశారు. నగరంలోని 47, 48 డివిజన్ల పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్యాచ్ వర్క్‌పనులను సోమవారం మేయర్ మహ్మద్‌వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ భాగ్యలక్ష్మి, ఎస్ ఈ నాగమోహన్‌లతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిని ఆడిగి తెలుసుకుని త్వరితగతిన పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం విలేకరులతో మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా నగరంలోని కొన్ని చోట్ల ఉన్న చిన్నచిన్న గుంతల వద్ద డస్ట్ వేస్తూ జనసేన నేతలు ఫోటోషూట్లు చేస్తూ పబ్లిసిటీ పొందే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. నిజంగా వారికి ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే డస్ట్ పౌడర్ కాకుండా సిమెంట్, తారు ప్యాచ్ వర్క్‌లు చేసి ఉంటే ప్రజలతో పాటు మేము కూడా హర్షించే వారమన్నారు. కేవలం పబ్లిసిటీ చేసే వారి ప్రేయత్నాలను ప్రజలు ఎవరూ నమ్మరన్నారు. ఈ కార్యక్రమంలో పలు వురు కార్పోరేటర్లు, అధికా రులు నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుకు ప్యాచీ వర్కులు చేస్తున్న దృశ్యం

నేడు శింగనమలలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పర్యటన

శింగనమల, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌హైస్కూల్‌లో నేడు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పర్యటించను న్నారు. సోమవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేసూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 50 వ జన్మదినం సందర్భంగా ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి వైసీపీ మండల కన్వీనర్ ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఎమ్మెల్యే జొన్నల గడ్డ పద్మావతి

.ట్రై సైకిళ్ల పంపిణీ అభినందనీయం

- దాతను అభినందించిన జిల్లా కలెక్టర్

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

సొంత నిధులతో దివ్యాంగులకు ట్రై సైకిళ్లను అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నా రు. స్థానిక కలెక్టరేట్‌లోని రెవె న్యూ భవన్ వద్ద సోమవారం స్పందన కార్యక్రమం అనంతరం అనంతపురంజిల్లా జడ్జి కోర్టులో పర్యవేక్షకులుగా పనిచేస్తు పదవి విరమణ చేసిన పిసి సుబ్బయ్య తన సొంతనిధులతో దివ్యాంగులకు అందించిన ట్రై సైకిళ్లను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ద్వారా పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సాయం చిన్నదైనా స్పందించిన మనస్సు పెద్దదని ట్రై సైకిళ్ల దాత పిసి సుబ్బయ్యను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్‌ప్ర శాంత్‌కుమార్, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి అబ్దుల్ రసూల్, పివిఫణి కుమార్, సమాచార శాఖ రిటైర్డ్ డివైఈఐఈ జె.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

ట్రై సైకిళ్లను అందజేస్తున్న కలెక్టర్, దాత

ఈనెల 21 నుంచి జనవరి 2వ రకు పరీక్షలు

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిర్వహిస్తున్న ఉద్యోగ నియామకాల పరీక్షలు ఈ నెల 21వ తేది నుంచి జనవరి రెండవ తారీకు వకరు నిర్వహించనున్నారు. ఉద్యోగ నియామకానికి దరఖాస్తుచేసుకున్న వారు తమ తమ హాల్ టికెట్లు ఉన్నత న్యాయస్థానం వెబ్‌సైట్ ద్వారా పొంది అందులో కనబరిచిన నిబంధనలు సూచనల మేరకు పరీక్ష కేంద్రాలకు చేరవలెనని తెలియజేస్తున్నాము. ప్రతి ఒక్కరూ గంటన్నర ముందు పరీక్షా కేంద్రాలకు చేరవలెనని, అనివార్య కారణాల ద్వారా ఏమైనా ఆలస్యం అయితే చివరి అవకాశంగా సహేతుకమైన కారణాలతో పరీక్ష సమయానికి 15 నిమిషాల ముందు వరకు పరీక్ష కేంద్రపు ఇన్‌చార్జ్ నిర్ణయం మేరుకు అనుమతించ వచ్చును. కావున అనంతపురం సత్యసాయిపుట్టపర్తి జిల్లాలకు సంబంధించిన అభ్యర్థులు నిర్ణయించిన సమయానికి చేరుకుని ఎటువంటి ఇబ్బంది లేకుండా పరీక్ష పూర్తి చేయాలని జిల్లా ప్రధాన కార్యయమూర్తి జి.శ్రీనివాస్ ఒక ప్రకటన ద్వారా సూచించారు.

చోరీకి గురైన చరవాణిలు బాధితులకు అందజేత

పుట్టపర్తి, డిసెంబర్ 19, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా నందు వివిధ ప్రాంతాలలో చోరీకి గురైన చరవాణిలను రికవరి చేసి జిల్లా ఎస్‌పి రాహు ల్‌దేవ్ సింగ్ చేతులమీ దుగా సోమవారం బాధితులకు అంది ంచారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 67 చరవాణిలు బాధితు లకు అందించగా వీటిలో 45 చరవాణిలను జిల్లా పోలీస్ కార్యా లయం నందు బాధితులకు ఎస్‌పి అందజేయడం జరిగింది. వాటి విలువ సుమారు 6 లక్షల వరకు ఉంటుందని, చరవాణిలు అందుకున్న అనంతరం బాధితులు వారి ఆనందాన్ని ఎఎస్‌పితో పంచుకున్నారు. అనం తరం ఎస్‌పి మాట్లాడుతూ, ఎవరైనా చరవాణిలు పోగొట్టుకున్నా లేక చోరీ గురైనా 6305800426 నెంబర్‌కు మొబైల్ యొక్క వివరాలను వాట్సప్ చేయవల సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు అడిషనల్ ఎస్‌పి కె.వి.రామకృష్ణప్రసాద్, క్యాట్ (కాల్ అనలైసిస్ టీమ్) ఇన్‌చార్జ్ సిఐ లక్ష్మన్న, క్యాట్ సిబ్బంది రవి, శీను, చంద్ర శేఖర్ రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

చరవాణిలను బాధితులకు అందిస్